RNI-TELTEL/2017/72695

24 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

శనివారం | మేడ్చల్

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

సంపుటి : 5, సంచిక :294

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## రైతు కదిలె.. ఢిల్లీ దద్దరిల్లె



హైదరాబాద్(శుభ తెలంగాణ): రైతన్న ఉగ్రుడయ్యాడు. తెలంగాణ పట్ల కేంద్రం ప్రదర్శిస్తున్న వివక్షపై భగ్గుమన్నాడు. రైతుల కోసం ధాన్యం కల్లాల నిర్మాణానికి వినియోగించిన ఉపాధి హామీ పథకం నిధులను వెనక్కి ఇవ్వాలంటూ కేంద్రం ఇచ్చిన తాఖీదులపై ఆగ్రహోదగ్రుడయ్యాడు. ఇదేం పద్ధతి? అంటూ నిలదీశాడు. మోదీ సర్కార్ పద్ధతి మార్చుకోవాలని నినదించాడు. ఉపాధి హామీ పథకం నిధులపై కేంద్ర ప్రభుత్వ

## రైతు సంక్షేమంలో స్వర్ణయుగం

- రైతు సంక్షేమంలో స్వర్ణయుగం
- బాటలు వేసిన తెలంగాణ ప్రభుత్వం
- వ్యవసాయం పండుగైంది
- కేంద్ర ప్రభుత్వం ఇబ్బందిపెట్టినా అద్భుత విజయాలు
- తెలంగాణ స్ఫూర్తితో దేశంలో కిసాన్ సర్కార్
- జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ శుభాకాంక్షలు



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణలో ఎనిమిదేండ్లలోనే స్వల్ప కాలంలో చేపట్టిన వ్యవసాయరంగ అభివృద్ధి, అనుసరిస్తున్న వినూత్న విధానాలు.. దేశ రైతాంగ సంక్షేమంలో స్వర్ణయుగానికి బాటలు వేశాయని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు తెలిపారు. 'జాతీయ రైతు దినోత్సవం' (కిసాన్ దివస్)ను పురసరించుకొని దేశ రైతాంగానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు, ఆ తర్వాత అనేంతగా వ్యవసాయరంగ మార్పునకు తెలంగాణ బాటలు వేసిందని తెలిపారు. దండుగలా మారిన తెలంగాణ వ్యవసాయ రంగాన్ని పండుగలా మార్చడంతో పాటు, దేశానికే అన్నపూర్ణగా, సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా అవతరించడం వెనుక ఎంతో శ్రమ, మేధోమథనం దాగి ఉన్నదని పేర్కొన్నారు. కేంద్రం అడ్డంకులను అధిగమిస్తూ మున్ముందుకు ప్రగతిపథంలో దూసుకుపోతున్న తెలంగాణకు అడుగడుగునా అడ్డుపుల్ల వేస్తూ, కేంద్రం రాజ్యాంగబద్ధమైన బాధ్యతను విస్మరించి, ఆర్థిక ఇబ్బందులు సృష్టిస్తున్నప్పటికీ పట్టుదలతో అధిగమిస్తూ రైతుల సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తున్నదని సీఎం కేసీఆర్ తెలిపారు. రైతుబంధు నిరంతరాయంగా కొనసాగుతుందని పునరుద్ఘాటించారు. వ్యవసాయ రంగంలో సాధించే ప్రగతి సమస్త రంగాలకు చోదకశక్తిగా పనిచేస్తుందని, తద్వారా దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. వ్యవసాయంలో అభివృద్ధి వల్ల అనుబంధ రంగాలు పటిష్టమై గ్రామీణ ఆర్థికవ్యవస్థ బలోపేతం అవుతున్నదని, అది 'స్పిన్ ఆఫ్ ఎకానమీ'కి దారి తీసి తద్వారా సుస్థిరాభివృద్ధి జరుగుతుందని పేర్కొన్నారు.

**తెలంగాణ స్ఫూర్తితో దేశంలో కిసాన్ సర్కార్**

వ్యవసాయంలో చోటుచేసుకొనే ప్రగతి ద్వారా, ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతుందని, దాని ప్రభావం, ద్వితీయ, తృతీయ రంగాలైన పరిశ్రమలు, ఉత్పత్తి రంగాలకు, సేవారంగాలకు విస్తరిస్తుందని సీఎం కేసీఆర్ వివరించారు. ఇదే సూత్రాన్ని అనుసరించి సమస్త రంగాల్లో వృద్ధిరేటు ఊహించనిరీతిలో నమోదవుతూ అటు తలసరి

-మిగతా2లో

## హైకోర్టు తరలింపు ప్రతిపాదనలను వెంటనే ఉపసంహరించుకోవాలి...

- సీనియర్,జూనియర్ న్యాయవాదులను ఇబ్బందులకు గురి చేస్తే ప్రభుత్వానికి బుద్ధి చెప్పడం ఖాయం .....
- హై కోర్ట్ న్యాయవాది ఐతనబోయిన రామారావు.



(హైదరాబాద్/శుభతెలంగాణ/23డిసెంబర్) : తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ తరలింపును తీవ్రంగా వ్యతిరేకించిన హై కోర్ట్ న్యాయవాది ఐతనబోయిన రామారావు. ఎన్నో సంవత్సరాలుగా అందరికీ అందుబాటులో ఉన్న హైకోర్టును కొంతమంది స్వార్థ రాజకీయాల కోసం యువ న్యాయవాదులకు అన్యాయం చేసే దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని.అతి చారిత్రిక గొప్ప భవనం ఐన హైకోర్టు అందరికీ అందుబాటులో ఉందని. హైకోర్టు తరలింపుతో న్యాయవాదులను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం భావ్యం కాదని,ముఖ్యంగా జూనియర్ న్యాయవాదులకు హైకోర్టుని దూరం చేయడమే అని,ఒక వేళ తరలిస్తే కొంతమంది న్యాయవాదులకు ఆరోజు తమ యొక్క కేసులు లిస్ట్ లో ఉంటే తప్ప కోర్టుకు రాని పరిస్థితి తీసుకురావద్దు, ప్రస్తుతం మనకున్న రాష్ట్ర హై కోర్టు ప్రాంగణాన్ని పెద్దలు తలుచుకుంటే ఎన్నో మార్పులు

-మిగతా2లో

## జగిత్యాల వాసికి రూ.30 కోట్ల లాటరీ




హైదరాబాద్(శుభ తెలంగాణ): జగిత్యాల జిల్లాకు చెందిన ఓ యువకుడికి అదృష్టం వరించింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రాత్రికి రాత్రే 30 కోట్లకు యజమానిని చేసింది. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం తుంగుర్ కు చెందిన ఓగుల దేవరాజం బతుకుదెరువు కోసం నాలుగేళ్ల క్రితం దుబాయ్ కి వెళ్లాడు. అక్కడ ఓ కంపెనీలో డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అక్కడ 15 దిర్హామ్స్ తో రెండు

-మిగతా2లో

## 'సింగరేణిని కాపాడుకొంటాం'

### ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్(శుభ తెలంగాణ): నల్లబంగారంగా పేరొందిన బొగ్గు ఉత్పత్తిలో రారాజుగా, తెలంగాణ సిరులవేణిగా, అవి శ్రాంతంగా దేశానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ 103వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా సంస్థ కార్మికులు, సిబ్బందికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు తెలిపారు. స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక చొరవతో బొగ్గు ఉత్పత్తిలో, లాభాల్లో, కార్మికుల

-మిగతా2లో

## కేసీఆర్‌ది కిసాన్ కిల్లర్ సర్కార్



హైదరాబాద్(శుభ తెలంగాణ): బీఆర్ఎ స్, బీజేపీ కలిసి రైతులను బలిచేయాల ని చూస్తున్నాయని వైఎస్సార్టీపీ చీఫ్ వైఎస్ షర్మిల ఆరోపించారు. ఎనిమిదేళ్లలో 8 వేల మంది రైతులు చనిపోతే కేసీఆర్ సర్కార్ ఆదుకుందా అని ప్రశ్నించారు. వరి వేస్తే ఉరేనని.. వడ్లు కొనకుండా, కల్లాల్లో రైతు గుండెలు ఆగిపోతే ఏ రోజైనా పట్టించుకున్నారా అని అడిగారు. రైతు బతికున్నప్పుడు ఆదుకోని

-మిగతా2లో

## సిక్కింలో ఘోర ప్రమాదం...

## 16 మంది ఆర్మీ జవాన్ల దుర్మరణం

- లోయలో పడిన ఆర్మీ వాహనం
- నుజ్జునుజ్జయిన ట్రక్కు
- 13 మంది జవాన్లు, ముగ్గురు అధికారుల దుర్మరణం
- నలుగురికి తీవ్ర గాయాలు
- తీవ్ర విచారం వ్యక్తం చేసిన రాజ్ నాథ్ సింగ్



హైదరాబాద్(శుభ తెలంగాణ): ఉత్తర సిక్కింలో చైనా సరిహద్దులకు సమీపంలో ఘోర ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో 16 మంది మృతి చెందారు. వారిలో 13 మంది జవాన్లు కాగా, ముగ్గురు జూనియర్ కమిషన్డ్ అధికారులు ఉన్నారు. నలుగురు తీవ్రంగా గాయపడగా వారిని హెలికాప్టర్ లో బెంగాల్ లోని ఆసుపత్రికి తరలించారు. ఉత్తర సిక్కింలోని జెమా ప్రాంతంలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటన జరిగిన సమయంలో మిలిటరీ ట్రక్కులో 20 మంది

-మిగతా2లో

## నివేదిక రాకముందే జరిమానా?

### 'పాలమూరు -డిండి'పై ఎన్జీటీ తీర్పును తప్పుబట్టిన ఇంజినీర్లు

### సుప్రీంకు వెళ్లే యోచనలో ప్రభుత్వం



హైదరాబాద్(శుభ తెలంగాణ): పర్యావరణ నిబంధనలు ఉల్లంఘిస్తూ పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పనులు చేపడుతున్నారని ఆరోపిస్తూ జాతీయ హరిత ట్రిబ్యునల్ (ఎన్జీటీ) తెలంగాణ ప్రభుత్వానికి రూ.920 కోట్లు జరిమాన విధించడంపై సీనియర్ ఇంజినీర్లు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణ ఉల్లంఘనలు, చేపట్టిన పనుల

-మిగతా2లో



## కైకాల సత్యనారాయణ ఇక లేరు..

### అనారోగ్యంతో కన్నుమూసిన సీనియర్ నటుడు

- గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సత్యనారాయణ
- కృష్ణా జిల్లా కౌతవరంలో 1935లో జననం
- నటనపై ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ప్రదర్శనలు
- 'సిపాయి కూతురు' సినిమాతో తెలుగు చిత్రపరిశ్రమలోకి

హైదరాబాద్(శుభ తెలంగాణ): గత కొంతకాలంగా అస్వస్థతతో బాధపడుతు న్న సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ ఈ తెల్లవారుజామున కన్నుమూశారు. ఆయన వయసు 87 సంవత్సరాలు. కైకాల మృతితో తెలుగు చిత్రపరిశ్రమ విషాదంలో మునిగిపోయింది. పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు ఆయన మృతికి సంతాపం తెలుపుతున్నారు. కృష్ణా జిల్లా కౌతవరం గ్రామంలో 1935లో జన్మించిన సత్యనారాయణ గుడివాడ కాలేజీలో గ్రాడ్యుయేషన్ చేశారు. నటనపై ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే ఎన్నో ప్రదర్శనలు ఇచ్చారు. ప్రముఖ నిర్మాత డీఎల్ నారాయణ ఆయనలోని ప్రతిభను గుర్తించి తొలిసారి 'సిపాయి కూతురు' సినిమాలో అవకాశం ఇచ్చారు. ఆ తర్వాత పౌరాణిక, జానపద, కమర్షియల్ సినిమాల్లో హీరోగా, విలన్‌గా నటించి అగ్రనటుల్లో ఒకరిగా ఎదిగారు. ఎన్టీఆర్, ఏఎన్నార్, కృష్ణ, శోభన్‌బాబుతోపాటు

-మిగతా2లో

## లాంగ్ జంప్‌తో 2 లక్షల మంది ఆగం కేసీఆర్



హైదరాబాద్(శుభ తెలంగాణ): తెలంగాణ ప్రభుత్వం ఇటీవల పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సంబంధించి నిర్వహించిన.. దేహధారుడ్య పరీక్షలను నోటిఫికేషన్‌లో పేర్కొన్న దానికి భిన్నంగా నిర్వహించినట్లు అభ్యర్థుల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై స్పందించిన బీజేపీ చీఫ్ బండి సంజయ్.. దేహదారుఢ్య పరీక్షల్లోని లోపాలు, అవకతవకలను

-మిగతా2లో

## బీఆర్ఎస్ విధానంతో రైతుకు భరోసా



హైదరాబాద్(శుభ తెలంగాణ): దేశ వ్యవసాయ రంగాన్ని పరిపుష్టం చేసి రైతాంగానికి భరోసా ఇవ్వటమే బీఆర్ఎస్ విధానమని ఆ పార్టీ పార్లమెంటరీ పార్టీ నేత కే కేశవరావు చెప్పారు. తెలంగాణలో అమలవుతున్న రైతు అభివృద్ధి, సంక్షేమ పథకాలు దేశమంతా విస్తరించాలన్నదే తమ పార్టీ అధినేత కేసీఆర్ ఎజెండా అని తెలిపారు. కేంద్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం

-మిగతా2లో

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
శనివారం | మేడ్చల్
24 డిసెంబర్ 2022
www.subhatelangana.in


# కైకాల సత్యనారాయణ ఇక లేరు..

-మొదటి పేజి తరువాయి

చిరంజీవి, బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్ వంటి నటులతోనూ సత్యనారాయణ నటించారు. జూబ్లీహిల్స్‌లోని మహాప్రస్థానంలో సత్యనారాయణ అంత్యక్రియలు రేపు నిర్వహించనున్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు.

## సిక్కింలో ఘోర ప్రమాదం...

# 16 మంది ఆర్మీ జవాన్ల దుర్మరణం

-మొదటి పేజి తరువాయి

ఉన్నారు. వారు ప్రయాణిస్తున్న వాహనం ఓ లోయలో పడిపోయింది. ఓ మలుపు వద్ద వాహనం అదుపుతప్పి లోయలో పడిపోయినట్టు భావిస్తున్నారు. 100 అడుగుల ఎత్తు నుంచి వాహనం లోయలో పడిపోవడంతో నుజ్జునుజ్జయింది. దీనిపై సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని సహాయచర్యలు ప్రారంభించారు. ఈ విషాద ఘటనపై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్టు తెలిపారు.

# రైతు వ్యతిరేక బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించుతాం.

ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్




**సూర్యాపేట** : త్వరలోనే దేశానికి బీజేపీ పీడ విరగడ అవుతుందని, సీయం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ దేశంలో వివిధ పార్టీలతో కలిసి కేంద్రంలో అధికారంలోకి వస్తుందని కోదాడ అభివృద్ధి ప్రదాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం తెలంగాణ రైతులపై కేంద్ర ప్రభుత్వ వివక్షాపూరిత వైఖరికి సూర్యాపేట జిల్లా కేంద్రంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, శానంపూడి సైదిరెడ్డి, జెడ్పీ చైర్ పర్సన్ గుజ్జా దీపిక యుగంధర్ రావు, రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ చౌరస్తా లో . రైతు లేనిదే రాజ్యం లేదు, రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని నినాదాలు చేశారు. కల్లాల నిర్మాణాలకు ఉపాధి హామీ నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ,ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతులు నిర్మించుకున్న పంట ఆరబోత కల్లాలపై కేంద్రం కక్ష్యపూరితంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ నిధులతో తెలంగాణ రైతుల కోసం కల్లాలు నిర్మించుకుంటే మోదీ ప్రభుత్వానికి కడుపు మంటగా ఉందని ఆగ్రహం వ్యక్తంచేశారు. వడ్లు ఆరబోతకు కల్లాల నిర్మాణం చేసుకుంటే ఉపాధి హామీ నిధులు ఇస్తూ, మన తెలంగాణ రైతులు పంట ఆరబెట్టేందుకు నిర్మించుకున్న కల్లాలకు నిధులు ఇవ్వమనడం తెలంగాణ పట్ల కేంద్రం వివక్షకు ఇది నిదర్శనమని అన్నారు. కల్లాల ఎందుకు నిర్మిస్తారో తెలియని పరిస్థితిలో కేంద్ర బీజేపీ ప్రభుత్వ పెద్దలు ఉన్నారని ఎద్దేవా చేశారు.సీయం కేసీఆర్ రైతులు బాగుపడాలని ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం మాత్రం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, రైతన్నల కడుపుకొడుతుందని మండిపడ్డారు. వ్యవసాయ కల్లాల నిర్మాణం పూర్తి అయ్యాక రైతులకు ఉపాధి హామీ నిధులు ఇవ్వమనడం సరికాదని, వెంటనే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ ప్రభుత్వం ఇకనైనా రైతు వ్యతిరేఖ విధానాలకు స్వస్తి పలకాలని హితవు పలికారు.

## హైకోర్టు తరలింపు ప్రతిపాదనలను వెంటనే

# ఉపసంహరించుకోవాలి...

-మొదటి పేజి తరువాయి

చేయొచ్చుఅని, అభివృద్ధి చెందుతున్న ఈ రోజుల్లో పార్కింగ్ సమస్యను ప్రభుత్వ పెద్దలు తలుచుకుంటే పరిష్కరించడం పెద్ద కష్టమేమీ కాదు, ప్రతిసారి జనరల్ బాడీ మీటింగ్ పేరుతో ఏదోరకంగా మమా అనిపించి హైకోర్టుని తరలించాలని ఆలోచన చేస్తే హై కోర్ట్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో తీవ్ర ఉద్యమాన్ని ఎదుర్కొనక తప్పదు అని అన్నారు. అంతేతప్ప పార్కింగ్ సమస్య పేరుతోనూ ట్రాఫిక్ సమస్య పేరుతో హైకోర్టు తరలించాలని ఆలోచన విరమించుకుంటే అందరికీ లాభదాయకం అని గంగా జమున తెహజీబ్ లాంటి హిందు ముస్లింల సమైక్యతకు నిదర్శనం లాంటి మన సుందర కట్టడం హైకోర్టు. ఉమ్మడి రాష్ట్రం మొత్తానికి సేవలందించిన ఇప్పుడున్న హైకోర్టును కేవలం పార్కింగ్ సమస్య పేరుతో మార్చాలనే కుట్రను న్యాయవాదులు వ్యతిరేకించాలి, హైకోర్టు మార్చాలనే రియల్ ఎస్టేట్ వ్యాపారుల కుట్ర కు బలికావద్దు, అంత దూరం (బుద్వేల్ ) హైకోర్టు ను తరలిస్తే అక్కడికి వెళ్లే సామాన్య మధ్య తరగతి న్యాయవాదుల బ్రతుకు దుర్భరమవుతుంది, ఇప్పుడు ఉన్నఅటువంటి హైకోర్టు ను తరలించాలనే ఆలోచనను విరమించుకోవాలి అని న్యాయవాదులందరూ కలిసి ఒక తాటి పైకి వచ్చి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమం లో కే.వి. రామ రావు,ఆర్.వెంకటేష్, ఏ.రవీందర్,గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,బల్ల రవీందర్,చిక్కుడు ప్రభాకర్,ఏ.జగన్ యువ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

# నివేదిక రాకముందే జరిమానా?

-మొదటి పేజి తరువాయి

వల్ల పర్యావరణానికి వాటిల్లిన నష్టాన్ని అంచనా వేసేందుకు నియమించిన కమిటీ ఇంకా నివేదిక ఇవ్వకముందే ట్రిబ్యునల్ తీర్పు ప్రకటించడాన్ని ఆక్షేపిస్తున్నారు. ఏండ్ల తరబడి నీళ్ల కోసం తండ్లాడిన ఉమ్మడి మహబూబ్‌నగర్, రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలోని సుమారు 12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే సంకల్పంతో పాలమూరు-రంగారెడ్డి, డిండి ఎత్తిపోతల పనులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే.

ఎలాంటి అనుమతులు తీసుకోకుండానే పనులు చేపట్టిందని ఆరోపిస్తూ కడప జిల్లాకు చెందిన రైతులు జాతీయ హరిత ట్రిబ్యునల్‌లో పిటిషన్లు దాఖలు చేశారు. అందులో ఏపీ ప్రభుత్వం కూడా ఇంప్లీడ్ అయ్యింది. ఈ నేపథ్యంలో ఆయా ప్రాజెక్టుల పనుల వల్ల పర్యావరణానికి వాటిల్లిన నష్టంపై నివేదిక ఇవ్వాలని పర్యావరణ నిపుణుడు గౌరప్పన్‌కు ఎన్జీటీ బాధ్యతలు అప్పగించింది. ఆ ఏకసభ్య కమిటీ ఇప్పటికీ నివేదిక ఇవ్వలేదు. అయినా ప్రాజెక్టు వ్యయంలో 1.5 శాతం జరిమానా చెల్లించాలని ఎన్జీటీ తీర్పు ఇవ్వడంపై ఇంజినీర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఇప్పటికే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతలకు సంబంధించి పర్యావరణ అనుమతుల ప్రక్రియ చేపట్టింది. ప్రజాభిప్రాయ సేకరణ పూర్తి చేయడంతోపాటు, డీపీఆర్‌లను కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖకు, సీడబ్ల్యూసీకి సమర్పించింది.

**అధికారులతో రజత్‌కుమార్ సమీక్ష**

ఎన్జీటీ తీర్పు నేపథ్యంలో శుక్రవారం సాగునీటి పారుదలశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్ జలసౌధలో సీనియర్ ఇంజినీర్లతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తీర్పులోని అంశాలపై

కూలంకషంగా చర్చించారు. భవిష్యత్ కార్యాచరణపై సమాలోచనలు జరిపారు. ఎన్జీటీ తీర్పును సుప్రీంకోర్టులో సవాల్ చేయాలని పలువురు ఇంజినీర్లు అభిప్రాయపడినట్టు తెలిసింది. గతంలో పోలవరం, పురుషోత్తమపట్నం,

పట్టిసీమ తదితర ప్రాజెక్టుల విషయంలో ఏపీ ప్రభుత్వానికి కూడా ఎన్జీటీ రూ.248 కోట్ల జరిమానా విధించగా, సుప్రీంకోర్టులో సవాల్ చేసి స్టే తెచ్చుకొన్న విషయాన్ని వారు గుర్తుచేశారు. ఈ అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి తదుపరి నిర్ణయం తీసుకోవాలని అధికారులు నిర్ణయించారు.

## బీఆర్ఎస్ విధానంతో

# రైతుకు భరోసా

-మొదటి పేజి తరువాయి

ఉన్నదని, మోదీ సర్కార్ రైతులను అన్ని విధాలా దగా చేస్తున్నదని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు ఆరోపించారు. ఢిల్లీలో శుక్రవారం వారిద్దరూ మీడియాతో మాట్లాడారు. తెలంగాణ మాడల్ అభివృద్ధి, సంక్షేమాన్ని దేశవ్యాప్తం చేయాలన్నదే బీఅర్ఎస్ లక్ష్యమని కేశవరావు చెప్పారు. వ్యవసాయమే తమ పార్టీ ప్రధాన ఎజెండా అని స్పష్టం చేశారు. త్వరలోనే వివిధ రాష్ట్రాల్లో పార్టీ కిసాన్ సెల్స్ ప్రారంభిస్తామని వెల్లడించారు. బీఆర్ఎన్ కార్యాచరణను దేశమంతటా మరింత ఉధృతంగా తీసుకెళతామని అన్నారు.

ఉపాధి హామీ నిధులతో రైతులకు కల్లాలు నిర్మిస్తే వాటిని తిరిగి వాపస్ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరటం దుర్మార్గమని బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు మండిపడ్డారు. బీజేపీ ప్రభుత్వం కావాలనే తెలంగాణ రైతాంగాన్ని గోసపెడుతున్నదని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ రైతుల పక్షపాతి అని, అందుకే రైతుల కోసం ఉపాధి హామీ పథకం కింద పంట కల్లాలు ఏర్పాటు చేసిందని చెప్పారు. దీన్ని చూసి కేంద్రం ఓర్వటం లేదని ఆరోపించారు. కేంద్రం మొదటి నుంచి తెలంగాణకు అన్యాయం చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ నేత కేసీఆర్ రైతుల సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. తెలంగాణ పథకాలు దేశమంతా అమలు చేయాలని అనేక రాష్ట్రాల నుంచి డిమాండ్ వస్తుందని చెప్పారు.

# రైతు కదిలె.. ఢిల్లీ దద్దరిల్లె

-మొదటి పేజి తరువాయి

తీరును నిరసిస్తూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరారమారావు పిలుపు మేరకు శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన రైతు మహాధర్నాలు విజయవంతమయ్యాయి. అన్ని జిల్లాల కేంద్రాల్లో నిర్వహించిన మహాధర్నాల్లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, రైతులు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొని ఢిల్లీ పీఠం దద్దరిల్లేలా నినాదాలు చేశారు. పలుచోట్ల ధాన్యం ఆరుబయట పోసి నిరసన వ్యక్తంచేశారు. ఆయా కార్యక్రమాల్లో మంత్రులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, చామకూర మల్లారెడ్డితోపాటు పార్టీ జిల్లా అధ్యక్షులు, పలువురు ఎంపీలు, స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. సంగారెడ్డిలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్, ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి, చంటి క్రాంతికిరణ్, మాణిక్‌రావు, భూపాల్‌రెడ్డి పాల్గొన్నారు. మెదక్‌లో జిల్లా పార్టీ అధ్యక్షురాలు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాశ్‌రెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, సిద్దిపేటలో ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు ఫారూఖ్ హుస్సేన్, యాదవరెడ్డి తదితరులు పాల్గొన్నారు. నిజామాబాద్ మహాధర్నాలో ఎమ్మెల్యేలు ఆశన్నగారి జీవన్‌రెడ్డి, బిగాల గణేశ్‌గుప్తా, ఎమ్మెల్సీ వీజీగౌడ్, కామారెడ్డి ధర్నాలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్, ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ఆయా జిల్లాల పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్, రేగా కాంతారావు, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, వనమా వెంకటేశ్వరరావు, రాములునాయక్, హరిప్రియానాయక్, మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు.

**దద్దరిల్లిన కరీంనగర్ కలెక్టరేట్**

కరీంనగర్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావు, ఎమ్మెల్యేలు సుంకె రవిశంకర్, రసమయి బాలకిషన్, పెద్దపల్లిలో ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జగిత్యాలలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. నాగర్‌కర్నూల్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్‌లో జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, నారాయణపేటలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి, వనపర్తిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్, జోగుళాంబ గద్వాల జిల్లాలో పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

**కదంతొక్కిన నల్లగొండ**

నల్లగొండలోని క్లాక్‌టవర్ సెంటర్‌లో నిర్వహించిన ధర్నాలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే రవీంద్రకుమార్, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్‌రావు, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్, సూర్యాపేటలో పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్, శానంపూడి సైదిరెడ్డి, భువనగిరిలో పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

**గర్జించిన ఓరుగల్లు**

వరంగల్‌లో నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్సీ బండా ప్రకాశ్, హనుమకొండలోని ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం(ఏకశిలా పార్కు)లో నిర్వహించిన రైతు మహాధర్నాలో ఎమ్మెల్సీ కడియం శ్రీహరి, చీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి, ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జనగామలో పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్యేలు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, రాజయ్య, గూడూరులోని ఎన్‌హెచ్ 365పై నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, ములుగులో ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య తదితరులు పాల్గొన్నారు. నిర్మల్‌లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి,ఎమ్మెల్యేలు విఠల్‌రెడ్డి, రేఖానాయక్, ఆదిలాబాద్‌లో ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్, మంచిర్యాల కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య, కుమ్రంభీం ఆసిఫాబాద్ కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్యేలు ఆత్రం సక్కు, కోనేరు కోనప్ప తదితరులు పాల్గొన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కేంద్రంలో నిర్వహించిన ధర్నాలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఎమ్మెల్యే కాలెయాదయ్య, వికారాబాద్‌లో పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, పరిగి ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లాంగ్ జంప్‌తో 2 లక్షల మంది ఆగం కేసీఆర్

-మొదటి పేజి తరువాయి

వెంటనే సవరించాలని కోరుతూ సీఎం కేసీఆర్‌కు లేఖ రాశారు. లాంగ్ జంప్, షార్ట్ పుట్ పరీక్షల్లో నోటిఫికేషన్‌లో చెప్పిన దానికి భిన్నంగా అధికారులు వ్యవహరించడం వల్ల.. దాదాపు 2 లక్షల మంది పురుష, మహిళా అభ్యర్థులు అర్హత సాధించ లేకపోయినట్లు తమ దృష్టికి వచ్చిందని ఆయన చెప్పారు. అర్హుల ఎంపికలోనూ అవకతవకలు జరిగినట్లు కూడా ఫిర్యాదులు వస్తున్నాయని బండి సంజయ్ రాసిన లేఖలో వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పోలీసు ఉద్యోగాల నియమాక ప్రక్రియ మొదటి నుండి వివాదాలకు తావిచ్చేలా వ్యవహరిస్తుండటం దురదృష్టకరమని బండి సంజయ్ అన్నారు. ప్రిలిమినరీ పరీక్షల్లో కటాఫ్ మార్కుల విషయంలోనూ.. అభ్యర్థులు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేసినా ప్రభుత్వం పట్టించకోకపోవడం బాధాకరమన్నారు. తాజాగా దేహదారుఢ్య పరీక్షల్లోనూ నోటిఫికేషన్?కు భిన్నంగా కొత్త నిబంధనలు పెట్టి అభ్యర్థులను డిస్ క్వాలిఫై చేయడం అన్యాయమని బండి ఆరోపించారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లోనూ లాంగ్ జంప్ డిస్టన్స్ 3.8 మీటర్లుగానే ఉందని... తెలంగాణలో మాత్రం 4 మీటర్లుగా నిర్ణయించడం వల్ల అభ్యర్థులకు పెద్ద ఎత్తున అన్యాయం జరిగిందని చెప్పారు. లాంగ్ జంప్‌తో పాటు షాట్ పుట్ విషయంలో పాత విధానాన్ని అమలు చేయాలన్నారు. లాంగ్ జంప్?లో ఆన్ ది లైన్‌ను కూడా పరిగణలోకి తీసుకోవాలని.. అట్లాగే ఎస్ఐ, కానిస్టేబుల్ పరీక్షల్లో తప్పుగా ఇచ్చిన ప్రశ్నలకు గాను అభ్యర్థులందరికీ మార్కులు కలపాలని బండి సంజయ్ కోరారు. తక్షణమే జరిగిన తప్పిదాలను సరిదిద్ది లక్షలాది మంది అభ్యర్థులకు తగిన న్యాయం చేయాలని సీఎం కేసీఆర్ ను కోరారు.

# కేసీఆర్‌ది కిసాన్ కిల్లర్ సర్కార్

-మొదటి పేజి తరువాయి

ప్రభుత్వం.. చస్తే మాత్రం 5లక్షలు ఇస్తుందన్నారు. కేసీఆర్‌ది కిసాన్ కిల్లర్ సర్కార్ అని షర్మిల విమర్శించారు. రైతులు ధర్నాలు చేయాల్సింది ప్రగతిభవన్, ఫాంహౌస్ ముందని చెప్పారు. రైతుల పేరిట అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేసిన బీఆర్ఎస్ ను రైతులు ఉతికి ఆరేయాలని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ రైతు ద్రోహి అని..ఈ రైతు హంతక ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని అన్నారు.

# రైతు సంక్షేమంలో స్వర్ణయుగం

-మొదటి పేజి తరువాయి

ఆదాయం, ఇటు జీఎస్డీపీ పెరుగుదలకు దోహదం చేసిందని తెలిపారు. విద్యుత్తు, వ్యవసాయం, సాగునీటి రంగంతో పాటు పలువృత్తుల అభివృద్ధికోసం తెలంగాణ ప్రభుత్వం వెచ్చించే ఖర్చు, సామాజిక పెట్టుబడిగా పరిణామం చెందుతుందనే శాస్త్రీయ ఆర్థిక విధానాన్ని తన కార్యాచరణ ద్వారా తెలంగాణ ప్రభుత్వం నిరూపించిందని పేర్కొన్నారు. తెలంగాణ అనుసరిస్తున్న రైతు సంక్షేమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని వివరించారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఫలితాలను సాధిస్తున్న తెలం గాణ స్ఫూర్తితో దేశంలో కిసాన్ సరార్ అధికారంలోకి రావాల్సిన అవసరము న్నదని సీఎం కేసీఆర్ స్పష్టంచేశారు. తెలంగాణ మాడల్ ద్వారా మాత్రమే దేశ రైతాంగం, వ్యవసాయరంగం ఎదురొం టున్న సమస్యలకు అసలైన పరిష్కారం లభిస్తుందని పునరుద్ఘాటించారు.

# 'సింగరేణిని కాపాడుకొంటాం'

-మొదటి పేజి తరువాయి

సంక్షేమంలో దేశంలోనే సింగరేణి నంబర్ వన్‌గా నిలిచిందని పేర్కొన్నారు. బొగ్గు గనులను ప్రైవేటుపరం చేసి సంస్థను నిర్వీర్యం చేసేందుకు బీజేపీ చేస్తున్న పన్నాగాలను అడ్డుకొంటామని, సంస్థను కాపాడుకొంటామని శుక్రవారం ఆమె ట్విట్టర్‌లో తెలిపారు.

# జగిత్యాల వాసికి రూ.30 కోట్ల లాటరీ

-మొదటి పేజి తరువాయి

లాటరీ టికెట్లు కొన్నాడు. డ్రాలో లాటరీ తీయగా అదృష్టం తననే వరించింది.

ఓ టికెట్‌లో 1.50 కోట్ల దిర్హమ్స్ ను అజయ్ గెలుచుకున్నాడు. దీని విలువ ఇండియన్ కరెన్సీలో సుమారు రూ.30 కోట్లు. ఈ విషయాన్ని అజయ్ తన కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి సమాచారం అందించాడు. ఇప్పటికి తాను జాక్ పాట్ కొట్టినట్టుగా నమ్మలేకపోతున్నానని, వీటిలో కొంత కుటుంబానికి వెచ్చించి, మిగతా డబ్బుతో ఇండియాలో ఉంటూ వ్యాపారం చేస్తానని అజయ్ తెలిపారు.

## గ్రూప్ 4 దరఖాస్తుల ప్రక్రియ వాయిదా.. వివిధ శాఖల నుంచి ఆలస్యంగా సమాచారం

హైదరాబాద్, : ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం శుక్రవారం నుంచి ప్రారంభం కావాల్సిన గ్రూప్ 4 దరఖాస్తుల ప్రక్రియ వాయిదా పడింది. అన్నీ డిపార్ట్మెంట్ల నుంచి పూర్తి స్థాయి సమాచారం రాకపోవడంతో దరఖాస్తుల ప్రక్రియను వాయిదా వేస్తూ టీఎస్ పీఎస్సీ నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రవ్యాప్తంగా 33 జి ల్లాల్లోని 97 హెచ్ ఓడీల పరిధిలో 9,168 పోస్టుల భర్తీని టీఎస్పీఎస్సీకి అప్పగిస్తూ నవంబర్ 25న ఆర్థిక శాఖ క్లియరెన్స్ ఇచ్చింది.

ఇందులో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు 6859,వార్డు ఆఫీసర్ పోస్టులు 1862, జూనియర్ అకౌంటెంట్ పోస్టులు 429 జూనియర్ ఆడిటర్ పోస్టులు 18 ఉన్నాయి. అయితే తర్వాతి వారం రోజుల్లోపే డిసెంబర్ 1న టీఎస్ పీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేసింది.

# బస్తీ దవాఖానలతో పేద ప్రజలకు ఎంతో మేలు...

## నిజాంపేట్ కార్పొరేషన్ లో బస్తీ దవాఖానాను ప్రారంభించిన ఎమ్మెల్యే కేపి వివేకానంద్...



**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ/23 డిసెంబర్)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి సాయినగర్ కాలనీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానను శుక్రవారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని స్థానిక మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి,కమిషనర్ వంశీకృష్ణ, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్, స్థానిక కార్పొరేటర్ కాసాని శిరీష విరేశ్ ల తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బస్తీ దవాఖానలతో స్థానిక పేద ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ బస్తీ దవాఖానాలను అందుబాటులోకి తీసుకువచ్చారని పేర్కొన్నారు.పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజల అవసరాలు తీర్చే విధంగా పని చేస్తున్నామని చెప్పారు. అనారోగ్యంతో పేదలు ఇబ్బందులు చెందకుండా ప్రభుత్వ బస్తీ దవాఖానాల్లో మెరుగైన వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ పుట్ల శ్రీనివాస్,డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఆనంద్,ఎంహెచ్ఓ నిర్మల, మెడికల్ ఆఫీసర్ హర్షిత మరియు నిజాంపేట్ ఫ్లోర్ లీడర్ ఆగంపాండు ముదిరాజ్,పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్,కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ సార్ జర చూసుకో....

- అక్రమ రేషన్ బియ్యం దందా ఆగేట్టు లేదు......
- రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా నే టాప్..

**(కాప్రా/శుభ తెలంగాణ/23డిసెంబర్)** మేడ్చల్ జిల్లాలో జోరుగా కోనసాగుతున్న అక్రమ రేషన్ బియ్యం దందా .ఈ దందాకు సూత్రధారులు రేషన్ డీలర్లే అని రాత్రికి రాత్రి రేషన్ బియ్యాన్ని చాకచక్యంగా వ్యవహరిస్తున్న పోలీసుల కళ్ళు కప్పి ఇతర రాష్ట్రాలకు పంపే పనిలో రేషన్ డీలర్లు ఫుల్ బిజీ ప్రేక్షక పాత్ర పోషిస్తున్న జిల్లా సివిల్ సప్లైస్ అధికారులు. రెవెన్యూ సిబ్బంది బాధ్యత నిల్ రేషన్ డీలర్లు కనెక్షన్లు ఫుల్.రాష్ట్రంలో మేడ్చల్ జిల్లా నే టాప్ ఉప్పల్, మేడ్చల్,మల్కాజ్గిరి,కూకట్ పల్లి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాల్లో రేషన్ డీలర్లకు తిరుగులేదు. ఏదేచ్ఛగా వారికి నచ్చినట్లుగా వారి వ్యాపార లాభాదేవిలో బిజీగా కొనసాగిస్తున్నారు అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అయితే పూర్తి ఆధారాలతో అక్రమ రేషన్ బియ్యం ఎలా తప్పు దారిన ఎలా పడుతున్నాయి మార్కెట్లో అక్రమార్కులు ఎంత రేటుకు విక్రయిస్తున్నారు పూర్తి ఆధారాలతో శుభ తెలంగాణ నిఘా టీం మరొక సంచికలో మీ ముందుకు తీసుకువస్తుంది.



# క్యాన్సర్ తో బాధ పడుతున్న పేద వృద్ధురాలికి అండగా నిలిచిన మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్.



- మేము సైతం ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటాం.....
- మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ - సెషన్స్ జడ్జి శ్రీ పాపి రెడ్డి..

**(హైదరాబాద్/శుభ తెలంగాణ/23 డిసెంబర్)**తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి,మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ వారికి అందించిన మౌఖిక సమాచారం మేరకు,యాదమ్మ అనే ఒక పేద,అంద వృద్ధురాలు తీవ్రమైన యుటేరెస్ క్యాన్సర్ తో బాధ పడుతోందని, వారు ప్రస్తుతం, ముసరంబాఘ్ లోని వృద్ధులు మరియు వికలాంగ మహిళలకు ప్రభుత్వ గృహం నందు వుంటుందని, ఆమెను చూసుకోటనికి ఆమె భర్త తప్ప ఎవరు లేరు అని, ఆయన కూడా ఒక వృద్ద అందుడు అని తెలియజేశారు.ఈ విషయం తెలుసుకున్న వెంటనే మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ - సెషన్స్ జడ్జి శ్రీ పాపి రెడ్డి అధ్యక్షతన,మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ నాల్సా (లీగల్ సర్వీసెస్ టూ సీనియర్ సిటిజన్స్) స్కీమ్, 2016 కింద ప్రక్రియని ప్రారంభించారు.న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాపి రెడ్డి సూచనల మేరకు జిల్లా మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ ని సంప్రదించటం జరిగింది.అందుకు గాను డి ఎం హెచ్ ఓ ఆఫీసు వారు బంజారా హిల్స్ లోని బసవతారకం ఇండో - అమెరికన్ క్యాన్సర్ మరియు రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ని సంప్రదించామని సూచించారు. ఇందుకు న్యాయ సెవాదికార సంస్థ తరపు నుంచి బసవతారకం హాస్పిటల్ చీఫ్ ఎక్జిక్యూటివ్ చైర్మన్ వెంకట్ క్యాన్సర్ పేషంట్ రిపోర్ట్స్ తో పాటు ఒక లెటర్ నీ రాసి పంపటం జరిగింది. హాస్పిటల్ వారు రిపోర్ట్స్ నీ పరిశీలించిన అనంతరం, తీవ్రమైన క్యాన్సర్ తో బాధపడుతున్న ఆ వృద్ధురాలికి, డా.రాజు మొదటి సర్జరీని 16-12-2022 నాడు నిర్వహించటం జరిగింది. అనంతరం 7 రోజుల వరకు ఆ వృద్ధురాలిని అబ్జర్వేషన్ లో వుంచి, 23-12-2022 నాడు డిశ్చార్జ్ చేయటం జరిగింది. హాస్పిటల్ అధికారులు, డాక్టర్లు ఆమెని మరో 2 - 3 నెలల వరకు చెకప్స్ కి మరియు తదుపరి ట్రీట్మెంట్ కోసం రావాలని సూచించారు. 22-12-2022 నాడు మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి రాధిక జైస్వాల్ యదమ్మని పరామర్శించటానికి హాస్పిటల్ కి వెళ్ళారు, ఆవిడతో మాట్లాడి బాగోగులు అడిగారు, ఆవిడ ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. యాదమ్మ కి జరిగిన ఈ ట్రీట్మెంట్ కు ఆవిడ ఆనందంతో మెట్రోపాలిటన్ న్యాయ సేవాధికార సంస్థ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## మీర్పేట,హెచ్ బి కాలనీ లోని

# రాజీవ్ నగర్ లో మిన్నంటిన ప్రీ క్రిస్మస్ సంబరాలు..

**(మీర్పేట్ డివిజన్/శుభ తెలంగాణ/23 డిసెంబర్)** మీర్పేట, హెచ్ బి కాలనీ డివిజన్4 లోని రాజీవ్ నగర్ నందు గల బాప్టిస్ట్ చర్చిలో ప్రీ క్రిస్మస్ సంబరాలు మిన్నంటాయి.ఈ సంబరాలకు ముఖ్య అతిథిగా బి ఎల్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ మరియు బి ఆర్ ఎస్ ఉప్పల్ సీనియర్ నాయకులు బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీసస్ బోధనలు అనుసరించదగినవని,అతను బోధించిన శాంతి,ప్రేమ,సోదరభావం తోనే మంచి సాధ్యమవుతుంది అని అన్నారు.ఈ సందర్భంగా నిర్వాహకులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురులను ఆకర్షించాయి. కార్యక్రమం అనంతరం బండారి లక్ష్మారెడ్డి గారు కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బాప్టిస్ట్ చర్చ్ పాస్టర్ దేవానందం మరియు అతని కుమారుడు జాషువా, చక్రపాణి,బి ఆ ర్ఎస్ నాయకులు గుమ్మడి జంపాల్ రెడ్డి, మహేష్ గౌడ్ ,భాస్కర్, రమేష్ , నవీన్ , షరీఫ్ , మనీష్ మరియు పెద్ద ఎత్తున పాస్టర్లు ప్రజలు పాల్గొన్నారు.



# ఏఎస్ రావునగర్ లో క్రిస్మస్ కిట్ల చోరీ...

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కార్పొరేటర్ శిరీష సోమశేఖర్ రెడ్డి...



**(ఏఎస్ రావునగర్/23 డిసెంబర్/శుభ తెలంగాణ)**డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ లో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు పంచాల్సిన క్రిస్మస్ దుస్తుల కిట్లు చోరీకి గురైనట్లు డాక్టర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి ఆరోపించారు.ఈ మేరకు శుక్రవారం కుషాయిగూడ పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఇలా దొంగతనానికి గురైన కిట్లు బహిరంగ మార్కెట్ లో అమ్ముతున్నట్లు విశ్వాసనీయంగా తెలిసినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.క్రిస్మస్ కిట్లు చోరీకి గురి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలు పన్నులు చెల్లిస్తేనే ప్రభుత్వం నడుస్తుందని,అలాంటి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న క్రిస్మస్ కిట్లను అధికారులు లేదా ప్రజాప్రతినిధులు పంపిణీ చేయాలని, అనామకులు పంపిణీ చేస్తున్నారని ఆమె ఆరోపించారు. డివిజన్ పరిధిలో స్థానిక శాసనసభ్యులు సుభాష్ రెడ్డి పంపిణీ చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. రెండు రోజుల క్రితం డివిజన్ పరిధిలోని చర్చిలో పంపిణీ చేశారని వారు గుర్తు చేశారు.ఇలా పంపిణీ చేస్తున్న సంబంధం లేని వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.ఇది ప్రభుత్వ వైఫల్యం లేక జిహెచ్ఎంసి అధికారులపై ఆమె ప్రశ్నించారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ బి బ్లాక్ అద్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ (నాను), రామ్ రెడ్డి, లింగారెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న హాథిరామ్ నాయక్



**టేకులపల్లి** :బిల్లుడుతండా గ్రామంలో సెమీ కృష్మస్ వేడుక ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో బైబిల్ మిషన్ బేతేలు ప్రార్థన మందిరం లో జరిగిన కృష్మస్ పండుగ కు హాజరై కృష్మస్ సోదర సోదరీ మణులకు శుభాకాంక్షలు తెలియజేసారు అహింస మార్గమే అనూషరణీయం అని క్రెస్తూ తెలియజేసారని అందరు మంచి మార్గం లో నడవాలని తెలియజేసారు అన్న దాన కార్యక్రమం హతీరామ్ నాయక్ గిరిజన ఉద్యోగ సంఘ రాష్ట్ర అధ్యక్షులు వితరణ చేశారు మేసే పాస్టర్ అధ్యర్యంలో హతీరామ్ నాయక్ గారికి చర్చి లో శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమం లో సర్పంచ్ అజ్మీరా. గల్క నాయక్ పాస్టర్ మోతే రాములు సురేష్ సులానగర్ టేకులపల్లి పాస్టర్ లు భక్తులు పాలుగొని దేవుని ఆశీర్వాదం పొందారు

# భాషా సాహిత్యాల సమున్నతకు అంతర్జాల పత్రికలు దోహదం

- తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చింతల రాకేశ్ భవాని




**ఎల్బీనగర్** :ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అండ్ కామర్స్ ఖైరతాబాద్ వారి ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించడం జరిగింది.సదస్సు ప్యాట్రన్ గా కళాశాల ప్రిన్సిపాల్ కూర రఘువీర్ , సంచాలకులుగా పద్మప్రియలు వ్యవహించారు. ఈ సదస్సులో ప్రభుత్వ డిగ్రీ కళాశాల హయత్ నగర్ తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ కవి ,గాయకులు, రచయిత డాక్టర్ చింతల రాకేష్ భవాని "తెలుగు భాషాభివృద్ధికి అంతర్జాల పత్రికల కృషి" అన్న అంశంపై పత్ర సమర్పణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ భవాని మాట్లాడుతూ ఇటీవల కాలంలో అచ్చు పత్రికల కన్నా అంతర్జాలంలోని పత్రికలు భాషా సాహిత్య వికాసాలకు ఎనలేని దోహదం చేస్తున్నాయన్నారు. కరోనా నేపథ్యంలో అంతర్జాల పత్రికల పాత్ర ప్రాధాన్యం సంతరించుకుందన్నారు. తొలి రోజులలో అంతర్జాలంలో తెలుగు వికాసానికి వ్యక్తులు, సంస్థలు చేసిన కృషి విశేషమైందన్నారు. పలు రకాల అంతర్జాల పత్రికలు, వెబ్సైట్లు, బ్లాగులు మొదలైన వాటి కృషిని తెలియజేశారు. సమావేశంలో అధ్యాపకులు తెలుగు విభాగ అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణ,సంస్కృత విభాగ అధ్యక్షులు డా.గోపాల కృష్ణ, సుష్మ,ప్రశాంత్, కళ్యాణి, శ్రావణిలు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రములోని అయ్యప్ప స్వామి ఆలయంలోని అయ్యప్ప మాలధారణ స్వాములకు బిఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ రహమతుల్లా అల్పాహారాన్ని ఏర్పాటు చేసి మతసామరస్యానికి ప్రతీకగా నిలిచారు.అనంతరం మలాధరణ స్వాములు శాలువాతో సన్మానించారు.తదనంతరం తీర్థ ప్రసదాలు ఆలయ పూజారులు అందచేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జగదీష్,ఎంపిపి కవితవిజయ్,వైస్ ఎంపిపి లక్ష్మ రెడ్డి,మండల అధ్యక్షుడు వాసరి రమేష్,
మాజీ జెడ్పీటీసీ ప్రతాప్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహిపాల్ రెడ్డి,రాములు,నాయకులు శ్రీనివాస్ రెడ్డి,మాలధారణ గురుస్వాములు,నారాయణ రెడ్డి,భగవాన్,బొడ్ల రాజు,సాయి ప్రసాద్,వీరి శెట్టి స్వాములు సాయి కృష్ణ రెడ్డి,వెంకట్ రెడ్డి,అనిల్ రెడ్డి,అంజి రెడ్డి,భాస్కర్ మాలధారణ స్వాములు పాల్గొన్నారు.

# రాధాకృష్ణ స్కూల్ లో ఘనంగా సేమి క్రిస్టమస్ వేడుకలు



రాయికోడ్ మండల కేంద్రము లో గల రాధాకృష్ణ పాఠశాల లో సేమి క్రిస్టమస్ వేడుకలలో భాగముగా విద్యార్థిని, విద్యార్థులు నృత్యాలు చేయడం జరిగింది.పాటలు పాడటం జరిగింది. ముఖ్యంగా క్రీసమస్ తాత ప్రధాన ఆకర్షణ గా నిల్వడం జరిగింది. విద్యుత్ కాంతులతో కూడిన క్రిస్మస్ చెట్టు, పశువుల పాకను విద్యార్థులు బాగా వేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో కరస్పాండెంట్ పాండు .ప్రిన్సిపాల్ వెంకటేశం. శశి కుమార్ . అల్లావుద్దీన్. దుర్గా రాము .ఉమారాణి. మమత. శ్రీలత. భవాని .జ్యోతి .సుజాత మౌనిక. ప్రవీణ ఝాన్సీ. .సన్న నాగలక్ష్మి. అనురాధ. ప్రవీణ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ న్యూస్ పాఠశాలలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు







**అశ్వారావుపేట ,** :మండలంలో గుడ్ న్యూస్ ప్రవేట్ పాఠశాలలో శుక్రవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. పాఠశాల ఉపాధ్యాయులంతా క్రిస్మస్ కేకును కట్ చేసి విద్యార్థులకు పంచారు. గుడ్ న్యూస్ స్కూల్ పాఠశాల అశ్వారావుపేట మండలంలోని విశాలమైన ప్రాంగణం, అపారమైన అనుభవం గల ఉపాధ్యాయులతో నాణ్యమైన విద్యను అందిస్తున్నది. అనుభవం గల కేరళ టీచర్లతో ఆంగ్ల బోధన, ప్రత్యేక శ్రద్ధతో విద్యార్థులకు అందిస్తున్నారు. పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు భాగంగా విద్యార్థులు క్రీస్తు జన్మచరిత్ర వంటి నాటికలు, ఆట, పాటలతో తల్లిదండ్రులు, ప్రేక్షకులను అలరించారు. వేదిక ప్రాంగణమంతా చప్పట్లు ఈలలతో మారుమోగింది. అటల్ పోటీలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ జోషి, ప్రిన్సిపాల్ డెల్బీ సిస్టర్ ల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. 9వ తరగతి పదవ తరగతి విద్యార్థులు వేసిన నృత్య ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయులు మధు, ఉపాధ్యాయునిలు, విద్యార్థులు తల్లిదండ్రులు ప్రేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత .

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కవిత విజయ్ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 21 500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అన్నారం గ్రామ పంచాయతీకి చెందిన మొల్ల హుస్సేన్ బి కి అందజేశారు ఈ కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి దొర అన్నారం సర్పంచ్ కాశీరాం సర్పంచ్ బి రమేష్ కొమటిచేరు తండా సర్పంచ్ దేవరావు మరియు తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు

# క్రైస్తవుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి.. రేగా



మండలం లోని తహసిల్దార్ కార్యాలయం నందు రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదరులకు కానుకగా ఇచ్చే దుస్తులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ %డ% పినపాక శాసనసభ్యులు %డ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా పంపిణీ చేయడం జరిగింది

**ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా మాట్లాడుతూ**

అన్ని మతాల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో అన్ని మతాల వారిని గౌరవిస్తూ ప్రభుత్వపరంగా పండుగలను నిర్వహిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుంది అన్నారు, గత ప్రభుత్వాలకు భిన్నంగా ప్రభుత్వం పండగలు ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు, పండగల నిర్వహణకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించి అందరు సంతోషంగా జరుపుకునేలా చూస్తుంది అని తెలిపారు, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహిస్తుంది అన్నారు, క్రైస్తవ సోదరి సోదరీమణులు పండగని సంతోషంగా జరుపుకోవాలని ఏసుప్రభువు ఆశీస్సులు మనందరిపై ఉండాలని అన్నారు, సీఎం కేసీఆర్ అన్ని మతాల కులాలను గౌరవించాలని బతుకమ్మ పండుగ హిందువులకు రంజాన్ పండుగకు ముస్లింలకు క్రైస్తవులకు క్రిస్మస్ కు బట్టలు పంపిణీ చేస్తున్నారన్నారు, మనం ఎంతో కష్టపడి సాధించుకున్న తెలంగాణలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు, రాష్ట్రం బాగుంటేనే మనందరం బాగుంటామని తెలంగాణ వచ్చినప్పటినుండి అన్ని వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారన్నారు...

ఈ కార్యక్రమంలో బూర్గంపాడు మండలం బి ఆర్ ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ ముఖ్య నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థికసాయం కొరకై ప్రజావాణిలో దరఖాస్తు

**ఉన్నత విద్య నభ్యశించుటకు తనకు ఆర్థిక సాయం అందచేయాలని గత నెల నవంబర్ 14వ తేదీన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు**



**కొత్తగూడెం:** దుమ్ముగూడెం మండలం చిన్న ఆర్లగూడెం మారుమూల గ్రామానికి చెందిన పెనుబల్లి వంశీకృష్ణ ఐఐటి గౌహతిలో మెకానికల్ ఇంజనీరింగ్ నందు సీట్ సాధించాడు. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తన తల్లిదండ్రులు ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నారని, ఉన్నత విద్య నభ్యశించుటకు తనకు ఆర్థిక సాయం అందచేయాలని గత నెల నవంబర్ 14వ తేదీన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తు సమర్పించడం జరిగింది. అట్టి దరఖాస్తును పరిశీలించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ నిరుపేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఉన్నత చదువులు చదవటానికి ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాడని, ఇతనికి ఆర్థిక సాయం అందించాలని కలెక్టరేట్ ఓఎస్డీ శర్మకు తగు చర్యలు చేపట్టాలని ఎండార్స్ చేశారు. ఇట్టి కథనానికి స్పందించి సారపాక రోటరీ ఇన్ ఫ్రా, భద్రాచలం రోటరీ క్లబ్ సభ్యులు సంయుక్తంగా పెనుబల్లి వంశీకృష్ణకు ల్యాప్ టాప్ అందించడానికి ముందుకు రావడం పట్ల కలెక్టర్ వారిని అభినందించారు. నిరుపేద విద్యార్థి ఉన్నత చదువులకు ఆర్థిక సాయం అందించడం చాలా సంతోషమని చెప్పారు. మారుమూల గిరిజన గ్రామం నుంచి ఐఐటీలో సీట్ సాధించటం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ వంశీకృష్ణను అభినందించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నందు రోటరీ ఇంట్రా భద్రాద్రి, సారపాకలు సంయుక్తంగా ఐఐటీ విద్యార్థికి 60 వేల రూపాయల విలువ గల ల్యాప్ టాప్ మరియు కలెక్టర్ అనుదీప్ ప్రత్యేక చొరవతో ఐటిడిఎ గిరిజన సంక్షేమ శాఖ నుండి 50 వేలు ఆర్థిక సాయం అతని తల్లితండ్రుల సమక్షంలో అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లితండ్రులకు, గ్రామానికి, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఓఎస్డీ శర్మ, రోటరీ క్లబ్ ఇన్ ఫ్రా భద్రాచలం ప్రెసిడెంట్ టి ఎస్ భాస్కరరావు, సారపాక ప్రెసిడెంట్ వసంతరావు సెక్రటరీ డాక్టర్ విజయకుమార్, ట్రైనర్ నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు రఫీ, రొటేరియన్స్ సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మంలో జరిగే తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 3వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయండి

యాచారం మండలంలోని చింతపట్ల గ్రామంలో ఉపాధి కూలీలతో మహాసభల కరపత్రం విడుదల చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి అంజయ్య మాట్లాడుతూ ఈ నెల 29 న భారీ బహిరంగ సభ జరుగుతోంది, ఈ బహిరంగ సభకు పేదల పెన్నిధి ఉపాధి కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇస్తున్న ఏకైక కేరళ రాష్ట ముఖ్యమంత్రి పినరాయ్ విజయన్ ముఖ్యఅతిథిగా వస్తున్నారు. వేలాదిగా తరలిరావాలని ప్రజలకు పిలుపు నిచ్చారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 2వ సారి అధికారంలో కి వచ్చిన తర్వాత పోరాడి సాధించు కున్న ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే కుట్ర పెద్ద ఎత్తున చేస్తుంది ఆ చట్టాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన వుంది. ఈ మార్పులు కూలీలకు పెద్ద ఎత్తున నష్టం కలిగిస్తున్నవి ఉదయం సాయంత్రం రెండు పూటలు పనికి పోయే విధానం .రెండుసార్లు ఫోటో తీసే పద్ధతి చూస్తుంటే పొమ్మను లేక పొగ పెట్టినట్టుంది. కొత్త పద్ధతి కూలీలకు పొట్ట కొట్టె విదంగా వున్నవి కాబట్టి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం. కేరళ వామపక్ష ప్రభుత్వం కనీస వేతన చట్టాన్ని అమలు చేస్తూ రోజు కూలి 600 వందల రూపాయలు ఇస్తున్నారు . ఇక్కడ పొద్దంతా పనిచేసిన 257



రూపాయలు నిర్ణహించిన ప్పటికీ 200 రూపాయలు దాటే పరిస్థితి లేదు ఇవి కూడా సకాలంలో రాకపోవడం తో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు . ఉపాది హామీ చట్టంలో తెచ్చిన కొత్త మార్పులు రద్దు చేసి. పాత పద్ధతిలోనే పని కొనసాగించాలి . సంవత్సరానికి 200 దినాలు పెంచాలి. పెండింగ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకా ర్మిక సంఘం మండల మాజీ అధ్యక్షులుసత్యం,మండల నాయకులు కుమార్,యాదగిరి, కూలీలు పెంటయ్య, జాగల్ రెడ్డి,పద్మ జంగమ్మ,వజ్రమ్మ,శంకరమ్మ,లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కు అందజేత

కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని, మండల పరిషత్ కార్యాలయంలో, ఎంపీపీ కవిత విజయ్ వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి చేతుల మీదుగా 21 500 రూపాయల సీఎం సహాయనిధి చెక్కును అన్నారం గ్రామ పంచాయతీకి చెందిన మొల్ల హుస్సేన్ బి కి అందజేశారు. వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబాల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి, పేద కుటుంబాల పరిస్థితి బ్రతకడానికి భారం కాకూడదని, రైతుబంధు, రైతు బీమా మరియు కళ్యాణ లక్ష్మి షాది, ముబారక్ ,కెసిఆర్ కిట్టు, కెసిఆర్ న్యూట్రిషన్ కిట్టు, దళిత బంధు మరియు డబుల్ బెడ్ రూములు, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రైతుల వెన్నంటే ఉంటూ రైతు బాంధవుడుగా నిలుస్తున్నారని, వారు అన్నారు. ఈ కార్యక్రమంలో, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు దేవేందర్ రెడ్డి దొర ,అన్నారం గ్రామ సర్పంచ్ కాశీరాం సర్పంచ్, చిల్లర్గి గ్రామ బి రమేష్, కొమటిచేరు తండా సర్పంచ్ దేవరావు, మరియు తెరాస నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


# సెమీ క్రిస్మస్ వేడుకలు

- **టిపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ అద్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు**
- **క్రీస్తు దయ నియోజకవర్గ ప్రజల అందరిపై ఉండాలి - ఏడవల్లి**



**కొత్తగూడెం:** కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టీపిసిసి జనరల్ సెక్రటరీ ఏడవల్లి కృష్ణ అద్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమములో ముందుగా పాష్టర్స్ ప్రేయర్ కార్యక్రమము నిర్వహించారు. అనంతరం ఏడవల్లి కృష్ణ కేక్ కట్ చేసి పలువురికి తీనిపించరు. ఎడవల్లి మాట్లాడుతూ క్రిస్మస్ జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండగ అని,క్రీస్తు మార్గం అందరూ అనుసరించాలని. దేవుడు మానవ రూపంలో మానవ పాపాలను తొలగించడానికి భూమిపైకి వచ్చుడాన్న కారణంగా క్రిస్మస్ జరుపుకోవాలని అన్నారు. వివిధ దేశాల్లో క్రిస్మస్ పండగ సందర్భంగా నిర్వహించే వేడుకల్లో కొన్ని క్రైస్తవ పూర్వపు పద్ధతులు కొన్ని లౌకిక విధానాలు ఉన్నాయని. ఆధునికంగా ప్రసిద్ధి చెందిన వేడుకల్లో బహుమతులు ఇవ్వడం క్రిస్మస్ కోసం ఏడ్వంట్ కెలెండర్ (డిసెంబర్ 1 నుంచి) లెక్కించడం ఏడ్వంట్ రెత్ పేరిట ఓ ఆకుపచ్చని ఆకులతో రింగ్ తయారు చేసి నాలుగు లేదా ఐదు కొవ్వొత్తులు వెలిగించడం క్రిస్మస్ సంగీతం, అందులో క్రిస్మస్ కరోల్ అనే గీతాలాపన, కృష్టంగల్ అనే కొవ్వొత్తి వెలిగించడం,క్రీస్తు జననం ప్రదర్శన చూపడం సామూహిక ప్రార్థనలు ప్రత్యేక విందు క్రిస్మస్ చెట్టు క్రీస్తు జనన దృశ్యాలు వంటి వాటితో కూడిన వాటిని ఏర్పాటు చేస్తారని ఏడవల్లి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమములో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, టౌన్ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు సకినల వెంకటేశ్వరరావు, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంతోటి పాల్,పట్టణ మహిళ మైనార్టీ అధ్యక్షురాలు జేరిన,%×చీఖజ% నాయకులు కాలం నాగభూషణం,టౌన్/లక్ష్మీదేవిపల్లి మండల అధ్యక్షులు కల్లేపల్లి రాజా, కొప్పుల రమేష్, కాంగ్రెస్ నాయకులు వెలెటి వెంకటేశ్వర్లు, పక్రొద్దిన్, శనగ లక్ష్మణ్, కలిపాక సత్యనారాయణ, ఫైజుద్దిన్, నాగేశ్వరరావు, చారి,క్లైమంట్, రాములు నాయక్, బాలు నాయక్, రామ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

# రైతు ధర్నా లో పాల్గొన్న రజాక్



తెలంగాణ రాష్ట్రంలోని ఉపాధి హామీ పనులుపైన కేంద్రం బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ఆదేశానుసారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతుల మహాధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ ,ఎమ్మెల్యే లు డా.గాదరి కిశోర్ కుమార్, శానంపూడి సైదిరెడ్డి బోల్లం మల్లయ్య , జడ్పీ చెర్మన్ గుజ్జ దీపిక,రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్, మరియు డిసిఎంఎస్ చైర్మెన్ వట్టే జానయ్య , జిల్లా గ్రంధాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ మరియు ఎంపీపీలు, జెడ్పీటసీలు, ఎంపిటిసి లు, సర్పంచ్ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, రైతుబంధు సమితి సభ్యులు, రైతులు , స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com